మళ్లీ పెరిగిన పుత్తడి

న్యూఢిల్లీ, మే 2: బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లకు తోడు దేశీయంగా ఆభరణాలకు డిమాండ్ అధికంగా ఉండటంతో పుత్తడి ధర రూ.96 వేల మార్క్‌ను అధిగమించింది. ఢిల్లీలో 24 క్యారెట్ పదిగ్రాముల బంగారం ధర రూ.1,080 ఎగబాకి రూ.96,800 పలికింది. స్థానిక ఆభరణాల వర్తకులు కొనుగోళ్లకు మొగ్గుచూపడం కూడా కలిసొచ్చింది. పసిడితోపాటు కిలో వెండి రూ.1,600 ఎగబాకి రూ.97,100 పలికింది.

ఆడీ కార్లు ప్రియం

న్యూఢిల్లీ, మే 2: జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడీ ఇండియా మరోసారి ధరలను పెంచబోతున్నట్టు ప్రకటించింది. ఈ నెల 15 నుంచి అమలులోకి వచ్చేలా అన్ని రకాల మాడళ్ల ధరలను రెండు శాతం వరకు సవరిస్తున్నట్టు శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఉత్పత్తి వ్యయం అధికం కావడంతోపాటు ఎక్స్ఛేంజ్ రేట్లలో మార్పులు చోటు చేసుకోవడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని తెలిపింది.

దక్షిణ మధ్య రైల్వే

Follow us on @SCRailwayindia

ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవలసిన

టెండర్ ప్రకటన నం.G/E.29/Tr./ టెండర్ ప్రకటన/6/2025-26

PUB/0472

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజినల్ ఎల్క్ట్రికల్ ఇంజినీర్/ ట్రాక్షన్/ గుంతకల్ వారు ఇ-టెండర్లు కోరుతున్నారు.

1. **టెండర్ నెం.**GTL-TRD-29-eTN-09-2025-26, **పని పేరు:** గుంతకల్ డివిజన్: GTL-RU సెక్షన్‌లో 120 TKM ప్రైవేట్ సైడింగ్స్ OHE మెయింటెనెన్స్ కార్యకలాపాల అవుట్‌సోర్సింగ్. **సుమారు విలువ:** రూ. 73,00,043/-, **బయానా:** రూ.1,46,000/-.

2. **టెండర్ నెం.**GTL-TRD-29-eTN-10-2025-26, **పని పేరు:** గుంతకల్ డివిజన్: 1) ట్రాక్ రెనివల్ పనుల కొరకు వివిధ ట్రాక్షన్ బాండ్స్ డిస్కనెక్షన్ మరియు రీకనెక్షన్, i) TBR- 154.456 Km, ii) TBR (P&C) 117 సెట్స్ మరియు iii) TFR (అన్ని ఫిట్టింగ్స్) 39.78 కి.మీ. GY-WADI, KLU-GTL & BAY-GTL , 2) ట్రాక్ రెనివల్ పనుల కొరకు వివిధ ట్రాక్షన్ బాండ్స్ డిస్కనెక్షన్ మరియు రీకనెక్షన్, SEJs-71 సెట్స్ రెనివల్ మరియు గ్లూడ్ జాయింట్స్ రెనివల్- 444 నెం.లు, SW-II- మొత్తం 51 సెట్స్ కొరకు కొత్త 60 కి.గ్రా. కర్వ్డ్/ థిక్ వెబ్ స్విచెస్, లీడ్ రైల్స్, CMS/WCMSC మరియు టర్నవుట్ స్లీపర్స్‌తో రన్నింగ్ లైన్స్‌పై ప్రస్తుతమున్న 52Kg/60Kg స్విచెస్, లీడ్ రైల్స్, క్రాసింగ్స్ మరియు PSC స్లీపర్స్ TTR (రైల్స్). FS+ TWS+ WCMSC-7 సెట్స్ (1 ఇన్ 81/2-2 సెట్స్, 1 ఇన్ 12-4 సెట్స్ మరియు 1 ఇన్ 16- సెట్), FS+ TWS+ CMSC- 29 సెట్స్ (1 ఇన్ 8 1/2-19 సెట్స్, 1 ఇన్ 12-10, FS+TWS-1 ఇన్ 8 1/2-1 సెట్, WCMSC:1 ఇన్ 12- 3 సెట్స్, DS-11 సెట్స్ BAY-GTL, RU-GTL-WADI, KLU-GTLలో. 3) ట్రాక్ రెనివల్ పనుల కొరకు వివిధ ట్రాక్షన్ బాండ్స్ డిస్కనెక్షన్ మరియు రీకనెక్షన్, i) 4.566 kms పొడవు కొరకు బల్లాస్ట్ డీప్ స్క్రీనింగ్‌తో సహా 250mmకు బల్లాస్ట్ కుషన్ పెంచుట మరియు రీకూప్‌మెంట్‌తో సహా కొత్త వైడర్ PSC స్లీపర్స్ (T-8746) 1540 No.s/Kmపై 60 Kg (C1-1) రైల్స్ (LWR)తో PSC స్లీపర్స్ 1310/1540 నెం.లు/ కి.మీ. డెన్సిటిపై ప్రస్తుతమున్న 52 కి.గ్రా. రైల్స్ CTR(S). ii) 5.941 kms పొడవు కొరకు 60Kg (C1-I) రైల్స్ (LWR)తో PSC స్లీపర్స్ M+7 డెన్సిటిపై ప్రస్తుతమున్న 52 Kg రైల్స్ TRR(S). iii) DMM-GY, DMM-PAK &KPD- TPTYలో 1.901 kms పొడవు కొరకు బల్లాస్ట్ డీప్ స్క్రీనింగ్‌తో సహా 250mmకు బల్లాస్ట్ కుషన్ పెంచుట మరియు రీకూప్‌మెంట్‌తో సహా కొత్త వైడర్ బేస్ స్లీపర్స్ (T-8746) 1540 డెన్సిటితో TSR (S). 4) ట్రాక్ రెనివల్ పనుల కొరకు వివిధ ట్రాక్షన్ బాండ్స్ డిస్కనెక్షన్ మరియు రీకనెక్షన్, TBR (BCM): 69.56 Kmతో సహా, SW-II: మొత్తం 57 సెంట్స్ నెం.ల కొరకు డీప్ స్క్రీనింగ్‌తో సహా పాయింట్స్ మయు క్రాసింగ్ త్రూ బల్లాస్టింగ్. SW-III: TFR: 184.035 Km పొడవు (అన్ని ఫిట్టింగ్స్- 174.105 Km & CGRSP-9.93 Km), SW-VI: TTR: (CS: 02, CS+CMSC: 03, CMSC: 01, S+ TWS: 7, TWS+CMSC: 14& WCMSC:4) RU-GTL (UP&DN) NDL-DHNE -GTL (SL) GY-PDL (SL) సెక్షన్స్‌లో ADEE/TrD/GTL సబ్‌డివిజన్ పరిధిలో. **సుమారు విలువ:** రూ. 1,04,99,881/-, **బయానా:** రూ.2,02,500/-.

3. **టెండర్ నెం.** GTL-TRD-29-eTN-11-2025-26, పని పేరు: గుంతకల్ డివిజన్: i) KPD-TPTY సెక్షన్‌లో CTR(P)-5.962 Km, TRR(P)-50.597 Km, మరియు TSR(P) - 0.52 Kmతో సహా, ట్రాక్ రెనివల్ పనుల కొరకు వివిధ ట్రాక్షన్ బాండ్స్ డిస్కనెక్షన్ మరియు రీకనెక్షన్, ii) KPD-TPTY, RU-TPTY & DMM- PAK సెక్షన్‌లలో TBR-103.865 Km, TFR-158.762 Km, మరియు TTRR-15 సెట్స్‌తో సహా, ట్రాక్ రెనివల్ పనుల కొరకు వివిధ ట్రాక్షన్ బాండ్స్ డిస్కనెక్షన్ మరియు రీకనెక్షన్, మరియు iii) ADEE/TrD/RU సబ్‌డివిజన్ అధికార పరిధిలో GDR-RU & RU-GTL సెక్షన్స్‌లో TTR-98 సెట్స్, TTRR-22సెట్స్, & గ్లూడ్ జాయింట్స్-52 నెం.లు, ట్రాక్ రెనివల్ పనుల కొరకు వివిధ ట్రాక్షన్ బాండ్స్ డిస్కనెక్షన్ మరియు రీకనెక్షన్. **సుమారు విలువ:** రూ. 98,97,096/-, **బయానా:** రూ.1,98,000/-

ముగింపు తేది మరియు సమయం: 26-05-2025న 15.00గం.

గమనిక : 1. టెండరు డాక్యుమెంట్‌ను ఉచితంగా టెండరుదారులు www.ireps.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు http://www.ireps.gov.inకు లాగిన్ కాగలరు. ఏదేని సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయ బడుతుంది.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్, గుంతకల్

A0616

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.

వృద్ధికి టారిఫ్ దెబ్బ

- 6.5 శాతం నుంచి 6.3 శాతానికి కోత
- ట్రంప్ ప్రతీకార సుంకాల ప్రభావం
- ఈ ఏడాది ఆఖరుకల్లా 88 స్థాయికి రూపీ పతనం!



ఈ ఆర్థిక సంవత్సరానికిగాను జీడీపీ అంచనాను తగ్గించిన ఎస్‌అండ్‌పీ

న్యూఢిల్లీ, మే 2: భారత జీడీపీ అంచనాలకు ప్రముఖ గ్లోబల్ రేటింగ్స్ ఏజెన్సీ ఎస్‌అండ్‌పీ కోత పెట్టింది. ఈ ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను దేశ వృద్ధిరేటు 6.3 శాతంగానే ఉండొచ్చని శుక్రవారం పేర్కొన్నది. ఇంతకుముందు అంచనా 6.5 శాతంగా ఉండటం గమనార్హం. 'ప్రపంచ స్థూల ఆర్థిక వ్యవస్థ సమాచారం: ఆర్థిక వృద్ధిని నెమ్మదింపజేస్తున్న అమెరికా వాణిజ్య విధానంలోని భారీ మార్పులు' పేరిట ఓ నివేదికను ఎస్‌అండ్‌పీ గ్లోబల్ రేటింగ్స్ తాజాగా విడుదల చేసింది. ఈ సందర్భంగానే గతంలో భారత ఆర్థిక వ్యవస్థ ప్రగతికి సంబంధించి పేర్కొన్న అంచనాలను సవరించింది.

ట్రంప్ సుంకాల సెగ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలకు తెరలేపడంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒక్కసారిగా అలజడి మొదలైంది. అయితే చైనా మినహా మిగతా దేశాలపై విధిస్తామన్న టారిఫ్‌లను తాత్కాలికంగా నిలిపివేయడం కొంతలోకొంత ఊరనిచ్చింది. ఈ క్రమంలోనే భారత్‌సహా ఆయా దేశాలు.. అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకునే పనిలోపడ్డాయి. అయినప్పటికీ ఈ ట్రేడ్ వార్‌పై అనిశ్చిత పరిస్థితులు ఇంకా కొనసాగుతూనే ఉండటంతో.. ఆ సెగ ఇప్పుడు దేశ జీడీపీ అంచనాకు తాకింది. నిజానికి ఈ ఏడాది మార్చిలోనే దేశ వృద్ధిరేటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 6.5 శాతంగానే ఉండొచ్చని ఎస్‌అండ్‌పీ అంచనా వేసింది. అంతకుముందు ఇది 6.7 శాతంగా ఉంటుందన్నది. ఈ నేపథ్యంలో ఇప్పుడు మరో 0.2 శాతం మేర తగ్గొచ్చని ప్రకటించింది. ఈ లెక్కన చూసుకుంటే జీడీపీ అంచనాకు దాదాపు అర శాతం కత్తెర పడినట్టే అనుకోవచ్చు. ఇక వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) దేశ జీడీపీ వృద్ధి రేటు 6.5 శాతంగా ఉండొచ్చని ఎస్‌అండ్‌పీ అంటున్నది.

రూపాయి అధోగతే..

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఈ ఏడాది ఆఖరుకల్లా 88 స్థాయికి దిగజారవచ్చని ఎస్‌అండ్‌పీ ఈ సందర్భంగా తమ రిపోర్టులో పేర్కొన్నది. ప్రస్తుతం 84.57 వద్ద రూపీ వాల్యూ కదలాడుతుండగా.. 2024 చివర్లో 85.64 వద్ద ఉన్న విషయం తెలిసిందే. దీంతో ఈ ఏడాది మొదలు ఇప్పటి దాకానైతే రూపాయి మారకం విలువ రూపాయికిపైగానే కోలుకున్నట్టు కనిపిస్తున్నది. అయితే గడిచిన ఈ 4 నెలల్లో తీవ్ర ఒడిదొడుకులనూ చవిచూసింది. ఫిబ్రవరి 6న మునుపెన్నడూ లేనివిధంగా 87.59 స్థాయికి క్షీణించింది. ఒకానొక దశలో 87.60 స్థాయినీ తాకింది. ఈ నేపథ్యంలో ఎస్‌అండ్‌పీ అంచనా మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది. మళ్లీ రూపాయి ఒత్తిడికి లోనవబోతున్నదన్న సంకేతాలనిస్తున్నది.

2025-26కుగాను దేశ జీడీపీ అంచనాలకు కోతలు

సంస్థ	ప్రస్తుతం	మునుపు
ఆర్బీఐ	6.5%	6.7%
ఫిచ్	6.4%	6.5%
ఓఈసీడీ	6.4%	6.9%
ఎస్‌అండ్‌పీ	6.3%	6.5%
ప్రపంచ బ్యాంక్	6.3%	6.7%
ఐఎంఎఫ్	6.2%	6.5%
మూడీస్(2025)	6.1%	6.4%

- ఈ ఏడాది అమెరికా జీడీపీ వృద్ధిరేటు 1.5 శాతంగా, వచ్చేఏడాది 1.7 శాతంగా ఉండొచ్చంటున్న ఎస్‌అండ్‌పీ.
- చైనా జీడీపీ వృద్ధిరేటు ఈ ఏడాది 0.7 శాతం తగ్గి 3.5 శాతానికే పరిమితం కావచ్చు. వచ్చేఏడాదైతే 3 శాతంగానే ఉండొచ్చని అంచనా.
- అమెరికాతో సుంకాల సమరానికి బదులుగా చాలా దేశాలు వాణిజ్య ఒప్పందాలనే చేసుకునే వీలుందంటున్న ఎస్‌అండ్‌పీ.
- అమెరికా, యూరప్ దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు సంక్లిష్టం కావచ్చు. కఠిన వైఖరికే మొగ్గుచూపుతున్న కెనడా.
- పరస్పర ప్రతీకార సుంకాలతో ఏ దేశానికీ లాభం ఉండదంటున్న ఎస్‌అండ్‌పీ. ఈ తరహా రక్షణాత్మక ధోరణులు మంచివికావని హితవు.

టాప్‌గేర్‌లో క్రెటా విక్రయాలు

న్యూఢిల్లీ, మే 2: ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన హ్యుందాయ్‌కు చెందిన ఎస్‌యూవీ మాడల్ క్రెటా మరో మైలురాయిని సాధించింది. వరుసగా రెండో నెల ఏప్రిల్‌లోనూ అత్యధికంగా అమ్ముడైన వాహనాల్లో తొలిస్థానంలో నిలిచింది. గత నెలలో 17 వేల యూనిట్ల క్రెటా వాహనాలు అమ్ముడయ్యాయి. అంతక్రితం ఏడాది ఇదే నెలలో అమ్ముడైనదాంతో పోలిస్తే 10 శాతం వృద్ధిని కనబరిచాయి. సంస్థ మొత్తంగా 69,914 యూనిట్ల వాహనాలను విక్రయించగా, వీటిలో ఎస్‌యూవీ వాటా 71 శాతంగా ఉన్నదని పేర్కొంది. ఈ వాహనంపై కస్టమర్లు పెట్టుకున్న నమ్మకానికి ఇది నిదర్శనమని కంపెనీ సీవోవో, డైరెక్టర్ తరుణ్ గార్గ్ తెలిపారు. క్రెటాతోపాటు వెన్యూ, ఎక్స్‌టర్, అల్కాజర్, ఇతర మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్నది. పదేండ్ల క్రితం దేశీయ రోడ్లపైకి అందుబాటులోకి వచ్చిన ఈ మాడల్‌కు 12 లక్షల మంది కస్టమర్లు ఉన్నారు.

అమెరికాలో మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్లు

- యాపిల్ సీఈవో టిమ్ కుక్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 2: అమెరికాలో అమ్ముడుకానున్న ఐఫోన్లలో భారత్‌లో తయారైనవే అత్యధికంగా ఉండనున్నాయని యాపిల్ సీఈవో టిమ్ కుక్ వెల్లడించారు. వరుసగా ఏడో త్రైమాసికంలోనూ చైనాలో ఐఫోన్ల అమ్మకాలు తగ్గుముఖం పట్టడంతో సంస్థ ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించింది. ఒకవైపు ప్రతీకార సుంకాలు విధిస్తుండటంతో భారత్‌లో తయారవుతున్న ఐఫోన్లను భారీగా దిగుమతి చేసుకోవాలని చూస్తున్నది సంస్థ. జూన్ త్రైమాసికం నాటికి యూఎస్‌లో అమ్ముడుకానున్న అత్యధిక ఐఫోన్లలో భారత్ నుంచి దిగుమతి చేసుకునేవే ఉండనున్నాయని, అలాగే వియత్నాం నుంచి ఐప్యాడ్, మ్యాక్, యాపిల్ వాచెస్, ఎయిర్‌ప్యాడ్స్ ఉండనున్నాయని చెప్పారు. 2024లో అమెరికాలో 75.9 మిలియన్ల ఐఫోన్లు అమ్ముడయ్యాయి. ఇప్పటికే యునైటెడ్ స్టేట్స్‌కు భారత్ నుంచి అత్యధికంగా ఐఫోన్లు ఎగుమతి అవుతున్నాయని, ఫిబ్రవరితో ముగిసిన మూడు నెలలకాలంలో ఎగుమతులు 82 శాతం పెరిగాయని, ఇదే క్రమంలో మార్చినాటికి 97.6 శాతానికి చేరుకున్నాయని ఎస్‌అండ్‌పీ గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ తన నివేదికలో వెల్లడించింది. మార్చితో ముగిసిన రెండో త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 90.75 బిలియన్ డాలర్ల నుంచి 95.35 బిలియన్ డాలర్లకు చేరుకున్నది.

కోలుకున్న స్టాక్ మార్కెట్లు

సెన్సెక్స్ 260, నిఫ్టీ 12 పాయింట్ల లాభం

ముంబై, మే 2: దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా లాభపడ్డాయి. అమెరికా-భారత్ దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలు కుదిరే అవకాశాలుండటం, రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లుకావడం మదుపరులను కొనుగోళ్ల వైపు నడిపించాయి. వీటికి తోడు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఎగబడి కొనుగోళ్లు జరపడం, అంతర్జాతీయ మార్కెట్లు ఆశాజనకంగా ట్రేడవడంతో సూచీలకు ఉత్సాహాన్ని ఇచ్చింది. ఇంట్రాడేలో 900 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 259.75 పాయింట్లు అందుకొని 80,501.99 వద్ద ముగియగా, మరో సూచీ నిఫ్టీ 12.50 పాయింట్లు పెరిగి 24,346.70 పాయింట్లకు చేరుకున్నది. ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించడంతో అదానీ పోర్ట్ షేరు 4 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు బజాజ్ ఫైనాన్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎస్టీఐ, మారుతి, టాటా మోటర్స్, ఐటీసీ, టాటా స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు లాభాల్లో ముగియగా..నెస్లె, ఎన్‌టీపీసీ, కొటక్ మహీంద్రా బ్యాంక్, పవర్‌గ్రిడ్, టైటాన్ షేర్లు నష్టపోయాయి. రంగాలవారీగా సర్వీసెస్ 1.67 శాతం అధికంకాగా, ఆయిల్ అండ్ గ్యాస్, ఎనర్జీ, ఐటీ రంగ షేర్లకు మదుపరుల నుంచి మద్దతు లభించగా..టెలికం, కన్స్యూమర్ డ్యూరబుల్, పవర్, యుటిలిటీ, మెటల్, రియల్టీ రంగ షేర్లు నష్టపోయాయి.

సర్కారీ అప్పులు తగ్గాలి

- అప్పుడే దేశ క్రెడిట్ రేటింగ్ జూమ్
- డీఈఏ కార్యదర్శి అజయ్ సేథ్

న్యూఢిల్లీ, మే 2: దేశ రుణ భారం చాలా ఎక్కువగా ఉందని, ఇది తగ్గాలని.. అప్పుడే గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీలు భారత క్రెడిట్ రేటింగ్‌ను పెంచుతాయని ఆర్థిక వ్యవహారాల (డీఈఏ) కార్యదర్శి అజయ్ సేథ్ అన్నారు. ఈ సర్కారీ అప్పులపై చెల్లించే వడ్డీ భారం కూడా మోయలేనివిధంగా తయారవుతున్నదని, దాన్ని దించుకోవాల్సిన అవసరం ఎంతో ఉన్నదనీ ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఐఎస్ఏఏసీ సెంటర్ ఫర్ పబ్లిక్ పాలసీ కాన్ఫరెన్స్‌లో అజయ్ మాట్లాడుతూ.. అప్పులు పెరుగుతూపోవడం మంచిదికాదన్నారు. రేటింగ్ అప్‌గ్రేడ్ కోసం రేటింగ్ ఏజెన్సీలతో భారత్ ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తోందని వివరించారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడానికి మితిమీరిన రుణ భారమేనంటూ వ్యాఖ్యానించారు. అలాగే ఖర్చులకు సంబంధించి స్పందిస్తూ.. చాలావరకు సమతూకం లోపించిందన్నారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాభివృద్ధి కంటే రుణ నిధులను వ్యయాలను పెంచుకోవడానికే వినియోగిస్తున్నాయన్నారు. కాగా, ట్యాక్స్-టు-జీడీపీ రేషియో 20 శాతానికి చేరాలంటే 5-6 ఏండ్లు పట్టవచ్చన్నారు.

బ్యాంకులపై ఆర్బీఐ భారీ జరిమానా

ముంబై, మే 2: నాలుగు బ్యాంకులకు రిజర్వు బ్యాంక్ షాకిచ్చింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినందుకుగాను ఐసీఐసీఐ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడాతోపాటు మరో రెండు బ్యాంకులపై భారీ స్థాయిలో జరిమానా విధించింది. వీటిలో ఐసీఐసీఐ బ్యాంక్‌పై రూ.97.80 లక్షలు, బ్యాంక్ ఆఫ్ బరోడాపై రూ.61.40 లక్షలు, ఐడీబీఐ బ్యాంక్‌పై రూ.31.8 లక్షలు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రపై రూ.31.80 లక్షల చొప్పున విధించింది. కేవైసీ నిబంధనలు పట్టించుకోకపోవడం, సైబర్ సెక్యూరిటీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం వల్లనే జరిమానా విధించింది.

దోస్త్ నోటిఫికేషన్ విడుదల

- మూడు విడుతల్లో అడ్మిషన్లు
- జూన్ 30 నుంచి ఫస్టియర్ క్లాసులు
- డిగ్రీలోనూ మొత్తం సీట్లు మనోళ్లకే
- దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్
- ఎస్సీ వర్గీకరణ ప్రకారమే సీట్ల భర్తీ

హైదరాబాద్, మే 2 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో డిగ్రీ ఫస్టియర్‌లో ప్రవేశాలు కల్పించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) 2025 నోటిఫికేషన్ విడుదలైంది. శుక్రవారం మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఉన్నత విద్యామండలి చైర్మన్, దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్కే మహమూద్, కార్యదర్శి శ్రీరామ్ వెంకటేశ్ దోస్త్ నోటిఫికేషన్‌ను విడుదలచేశారు. మొత్తం మూడు విడుతల్లో సీట్లను భర్తీచేయనుండగా, శనివారం నుంచే మొదటి విడుత రిజిస్ట్రేషన్లు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలోని 8 విశ్వవిద్యాలయాల పరిధిలో గల ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో దోస్త్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. ఇంటర్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీ కాలేజీల్లో వివిధ కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు దోస్త్ వెబ్‌సైట్‌ను సంప్రదించి రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు. మూడు విడుతల వెబ్ కౌన్సెలింగ్ జూన్ 28న ముగియనున్నది. మూడు విడుతల్లో సీట్లు పొంది ఆన్‌లైన్‌లో సెల్ఫ్‌రిపోర్టింగ్ చేసిన విద్యార్థులు జూన్ 24 నుంచి 28 వరకు సీట్లు పొందిన కాలేజీల్లో నేరుగా రిపోర్టుచేయాల్సి ఉంటుంది. జూన్ 24 నుంచి 28 వరకు కాలేజీల్లో విద్యార్థులకు ఓరియంటేషన్ నిర్వహిస్తారు. జూన్ 30 నుంచి డిగ్రీ మొదటి సెమిస్టర్ క్లాసులు ప్రారంభం కానున్నాయి.

ఇక మొత్తం సీట్లు మనోళ్లకే..

రాష్ట్రంలో 1,057 డిగ్రీ కాలేజీలు ఉండగా, మొత్తం 4,57,724 సీట్లు ఉన్నాయి. వీటిలో 70 కాలేజీలు నాన్ దోస్త్ కాలేజీలు ఉండగా, 40,603 సీట్లు ఉన్నాయి. ఈ సీట్లను దోస్త్ ద్వారా కాకుండా ఆయా కాలేజీలే సొంతంగా భర్తీ చేసుకుంటున్నాయి. అయితే, ఈ విద్యా సంవత్సరం నుంచి మొత్తం సీట్లు తెలంగాణ విద్యార్థులకే దక్కనున్నాయి. డిగ్రీలో ఇంతకాలం అమలైన 15 శాతం ఏపీ కోటా ఇక నుంచి ఉండదు. రాష్ట్ర విభజన జరిగి 10 ఏండ్లు పూర్తవడంతో ఏపీ కోటాను తొలగించారు. మొత్తం 95 శాతం సీట్లను తెలంగాణ స్థానికులతో, మరో 5 శాతం సీట్లను రాష్ట్రంలో స్థిరపడ్డ ఇతర రాష్ట్రాల వారి పిల్లలు, మన రాష్ట్రం వారిని వివాహం చేసుకున్న వారితో భర్తీచేస్తారు. దీంతో మొత్తం సీట్లు మనోళ్లకే దక్కనున్నాయి. ఈసారి దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్‌పాటు ఎస్సీ వర్గీకరణను దోస్త్‌లో అమలుచేయాలని నిర్ణయించారు.

మీడియాతో మాట్లాడుతున్న బాలకిష్టారెడ్డి

దోస్త్ షెడ్యూల్ వివరాలు..

విషయం	మొదటి విడుత	రెండో విడుత	మూడోవిడుత
ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్	3-5-25 నుంచి 21-5-25	30-5-25 నుంచి 8-6-25	13-6-25 నుంచి 19-6-25
వెబ్ ఆప్షన్లు	10-5-25 నుంచి 22-5-25	30-5-25 నుంచి 9-6-25	13-6-25 నుంచి 19-6-25
స్పెషల్ క్యాటగిరీ ధ్రువపత్రాల పరిశీలన (సీహెచ్, క్యాప్)	21-5-25	9-6-25	18-6-25
ఎన్‌సీసీ, స్పోర్ట్స్ పత్రాల పరిశీలన	22-5-25	9-6-25	18-6-25
సీట్ల కేటాయింపు	29-5-25	13-6-25	23-6-25
ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్	30-5-25 నుంచి 6-6-25	13-6-25 నుంచి 18-6-25	23-6-25 నుంచి 28-6-25

మానవహారం సందర్భంగా మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తాతా మధు

'ఆపరేషన్ కగార్'ను వెంటనే నిలిపివేయాలి

- ఖమ్మంలో అఖిలపక్ష మానవ హారంలో ఎమ్మెల్సీ తాతా మధు

ఖమ్మం, మే 2: ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు డిమాండ్ చేశారు. మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, బలగాలను వెంటనే ఉపసంహరించాలని కోరారు. అఖిలపక్ష పార్టీలతోపాటు ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక హక్కుల వేదికల ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మంలో నిర్వహించిన మానవహారంలో తాతా మధు మాట్లాడారు. శాంతి చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని, కాల్పుల విరమణ పాటించాలని మావోయిస్టు పార్టీ నేతలు లేఖల ద్వారా కోరినా కనీస స్పందనలేకపోవడం మోదీ నిరంకుశపాలనకు నిదర్శనమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దిగివచ్చే విధంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

మావోయిస్టులతో చర్చలు జరపాలి

- వామపక్షాల సదస్సులో వక్తలు

హైదరాబాద్, మే 2 (నమస్తేతెలంగాణ): మావోయిస్టులతో కేంద్రప్రభుత్వం బేషరతుగా శాంతి చర్చలు జరపాలని, ఆదివాసీలను హననం చేసే ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని వామపక్షాల సదస్సులో పలువురు వక్తలు డిమాండ్ చేశారు. వామపక్షాల ఆధ్వర్యంలో హైదరాబాద్ దేశోద్ధారక భవన్‌లో శుక్రవారం రాష్ట్ర సదస్సు జరిగింది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జస్టిస్ బీ చంద్రకుమార్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య, సీపీఐఎంఎల్ మాస్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కేజీ రాంచందర్, ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సీపీఐ (ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న, ఆర్ఎస్‌పీ రాష్ట్ర కార్యదర్శి ఏ జానకీరాములు, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజారమేశ్, నేతలు సీహెచ్ మురహరి, ప్రసాద్, విశ్వనాథ్, విమలక్క ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... తేదీ, సమయం నిర్దేశించి మరీ మావోయిస్టులను సంహరిస్తామని ప్రకటించే హక్కు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. గతంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని అత్యంత దారుణంగా చంపినవారికే క్షమాభిక్ష పెట్టాలని ఆయన కుమారుడు రాహుల్‌గాంధీ, కుమార్తె ప్రియాంకాగాంధీ కోరారని గుర్తుచేశారు. కానీ, కేంద్రప్రభుత్వం మాత్రం అత్యంత దుర్మార్గ